వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 29 జూన్ 2023


# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన యువ రైతు

బ్రహ్మంగారి మఠం, జూన్ 28 ప్రభాతవార్త :

మండలంలోని మల్లేపల్లె పంచాయతీలో చెంచయ్యగారిపల్లె గ్రామానికి చెందిన ఓబుగాని బాల నరసింహులు (32) అనే యువ రైతు అప్పుల బాధతో మనస్తాపానికి గురై సోమవారం రాత్రి పొలం వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని బంధువులు తెలిపారు. పొలం వద్ద అపస్మారక స్థితిలో పడిపోయి ఉండడం వలన గుర్తించి వెంటనే 108 ద్వారా ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, గత 3 సంవత్సరాలుగా తన పొలంలో వరి, పత్తి లాంటి పంటలు సాగుచేసి నష్ట పోయారని, అప్పు తీర్చలేక విష ద్రావణం సేవించి మృతిచెందాడు. చిన్న వయసులో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అధికారులు మృతిచెందిన రైతు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

### ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



నడింఖండ్రిగ సచివాలయంను ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు.

గుర్రంకొండ, జూన్ 28, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికి మండల అధికారులు సహకరించాలని ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు కోరారు. బుధవారం నడింఖండ్రిగ గ్రామంలో గడపగడప కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడే పరిష్కరించే వాటిని పరిష్కరించారు. పరిష్కారం కాని వాటిని వారంలోగా పరిష్కరించాలిన అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుండీ లబ్ది పొందిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ పథకాలు అందకుంటే వాటి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. నడింఖండ్రిగలోని సచివాలయం, ఆర్బీకే కార్యాల యాలను ఎంపి మిథున్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి అప్పల్ల, జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్,ఆర్‌బికే మండల అధ్యక్షులు జయచంద్రారెడ్డి, గుర్రంకొండ సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖదీర్‌భాషా, మాజీ ఎంపిపి నక్కా చంద్రశేఖర్, నాగరాజ, రమణ, సుధీర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన ఖరారు

### జులై 5న కడపకు రానున్న సిఎం జగన్

### పలు ప్రారంభోత్సవాలు చేయనున్న సిఎం

### పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



కార్పొరేషన్, జూలై 28 ప్రభాతవార్త :

జూలై 5 తేదీ నుండి 3 రోజుల పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కడప జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జూలై 5న మధ్యాహ్నం 3 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 3.40 గంటలకు కడపలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కు ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం తాగునీటి పథకానికి శంఖుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు కొప్పర్తిలోని ఆల్ డిక్సన్ కంపెనీ ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఇడుపులపాయకు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. జులై 6న పులివెందులలో పలు ప్రారంభోత్సవాలు చేసి అనంతరం ఉదయం 9.10 గంటలకు కొత్త మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 9.20 గంటలకు పులివెందుల కౌన్సిలర్లతో మాటా మంతి కార్యక్రమం, 9.30 గంటలకు ఆటో నగర్ లబ్ధిదారులకు ప్లాట్లు పంపిణీ కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గోని ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసి రాత్రికి ఇడుపుపాయలో బస చేస్తారు. జూలై 7న వైఎస్ఆర్ ఘాట్‌లో వైఎస్ఆర్‌కు నివాళులర్పించనున్నారు. అనంతరం ఆర్కే వ్యాలీ పోలీసు స్టేషన్ ప్రారంభించనున్నారు. ఉదయం 9.15 గంటలకు ట్రిపుల్ ఐటిలో నూతన కంప్యూటర్ సెంటర్ ప్రారంభిస్తారు. శ్రీ స్వామినారాయన్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు భూమిపూజ, ఏపీ కార్ల్‌లో న్యూటెక్ బయోసైన్సెస్ ప్రారంభోత్సవం, ఏపీ కార్ల్‌లో స్టేట్ ఆఫ్ ది సెంట్రల్ ల్యాబోరేటరి ప్రారంభోత్సవం. శిల్పారామంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవాలతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 10 గంటలకు కడప విమానశ్రయం చేసుకొని 11 గంటలకు కడప విమానశ్రయం నుండి తాడేపల్లెలోని తన నివాసానికి చేరుకుంటారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీదు పండుగ

### నేడు పలు ప్రాంతాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు



వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :

బక్రీదు పండుగ త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకుంటారు. ఈ బక్రీదు పండుగను ఈదుల్ జుహా అని పిలుస్తారు. ఈ రోజు ప్రతి ముస్లిం సోదరుడు ఉదయాన్నే 8.00గంటల్లోపు తమ ప్రార్థనలు పూర్తి చేస్తారు. ఉన్నతస్థానంలో ఉన్న ముస్లిం సోదరులు పేదలకు మాంసాహారాన్ని దానం చేసే ఆచారాన్ని పాటిస్తారు. మాంసాహారాన్ని దానం చేయడం వల్ల నిరుపేదలు కూడా పండుగను ఆనందంగా జరుపుకునేందుకు వీలుగా ఈ పద్దతి అమలు చేశారని మతపెద్దలు చెబుతున్నారు. ఈ పద్ధతిని ఖుర్బానీ అని పిలుస్తారని వివరించారు. ముస్లిం సోదరులు స్వర్గంలో స్థానం పొందుతారన్న ఆశయంతో పండుగను జరుపుకుంటారు. మూడు రోజుల పాటు ఖుర్బానీ కార్యక్రమాన్ని చేపడతారు.

ప్రతి యేటా రంజాన్ పండుగకు దాదాపు 2 నెలల విరామంలో బక్రీద్ పండుగ వస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 12వ నెలలో బక్రీద్ లేదా ఈదుల్ అజ్హా జరుపుకుంటారు. బక్రీద్ అనేది త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఇస్లామిక్ క్యాలెండర్‌లో జిల్‌హజ్ నెల 10వ రోజు బక్రీద్ పండుగ జరుపుకుంటారు. రంజాన్ నెల ముగిసిన 70 రోజులకు ఈదుల్ అజ్హా పండుగ ఉంటుంది. ఇస్లామిక్ చరిత్ర ప్రకారం విశ్వాసాల ప్రకారం ఈదుల్ అజ్హా అనేది త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ. యావత్ ప్రపంచ ముస్లింలు బక్రీద్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ఇదే నెలలో అంటే బక్రీద్ సందర్భంలోనే ఉంటుంది. ఈ ఏడాది బక్రీద్ ఎప్పుడనే విషయంలో మొన్నటి వరకూ ఉన్న సందిగ్ధత తొలగింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం హిజ్రీ క్యాలెండర్ అనేది పూర్తిగా చంద్రమానంపై ఆధారపడి ఉంటుంది. అంటే ముస్లింలు ఆచరించేది లూనార్ క్యాలెండర్. చంద్రుని చూసిన తరువాత బక్రీద్ కచ్చితంగా ఎప్పుడనేది నిర్ణయించబడుతుంది. జిల్ హజ్ నెల ఎప్పుడు ప్రారంభమైందో తెలిస్తే బక్రీద్ ఎప్పుడనేది తెలిసిపోతుంది. జూన్ 19వ తేదీన చంద్ర దర్శనమైంది. దీనినే జిల్ హజ్ చంద్రుడంటారు. చంద్రుడి కన్పించిన మరుసటి రోజు నుంచి జిల్ హజ్ నెల ప్రారంభమైంది. జిల్ హజ్ మాసంలో పదవ రోజు బక్రీద్ పండుగ. అంటే జూన్ 29వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకుంటారు.

బక్రీద్ లేదా ఈదుల్ అజ్హా పండుగను త్యాగానికి అంటే ఖుర్బానీకు ప్రతీకగా జరుపుకుంటారు. ఇస్లాంలో దీనికి సంబంధించి చాలా ప్రాధాన్యత ఉంది. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం అప్పటి ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం సమయంలో ఖుర్బానీ ఇచ్చే పరంపర ప్రారంభమైంది. ఒకసారి ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాంకు అల్లాహ్ పరీక్ష పెడతాడు. తనకిష్టమైన వస్తువును త్యజించమని కోరగా, తన ఒక్కగానొక్క కొడుకును ఖుర్బానీ ఇచ్చేందుకు సిద్ధమౌతారు. వాస్తవానికి అల్లాహ్ ఇబ్రహీంను అతని కొడుకుని త్యాగం చేయమని కోరడు. అతనికిష్టమైన దానికి వదులుకోమని ఆదేశిస్తాడు. దాంతో ఇబ్రహీం అలైహిస్సలాం ఆలోచనలో పడిపోతారు. ఇష్టమైంది ఏది ఖుర్బానీ ఇవ్వాలా అని. చివరికి తనకిష్టమైంది,తాను ఎక్కువగా ప్రేమించేది తన ఒక్కగానొక్క కొడుకునే అని గ్రహించి కొడుకును ఖుర్బానీ ఇచ్చేందుకు బయలుదేరుతాడు. ఖుర్బానీ ఇచ్చేటప్పుడు కన్న కొడుకు ప్రేమ గుర్తొచ్చి చేతులు ఆగిపోకుండా ఉండేందుకు కళ్లకు గంతలు కట్టుకుంటారు. అలా కళ్లకు గంతలు కట్టుకునే ఖుర్బానీ ముగిస్తాడు.

# పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదు

### నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమంలో జె.సి. ఫర్మన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, జూన్ 28 ప్రభాతవార్త :

మనిషి తలరాతను మార్చడానికి ఒక చదువుకు మాత్రమే సాధ్యమౌతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్వతీపురం, మన్యం జిల్లా, కురుపాంలో అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న 42,61,965 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6,392.94 కోట్ల రూపాయలను కంప్యూటర్ బటన్ నొక్కి జమచేశారు. అన్నమయ్య జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, డీఈవో పురుషోత్తం, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... చదువుకు పేదరికం ఎప్పుడూ ఆటంకం కాకూడదన్న గొప్ప ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వరుసగా నాలుగో ఏడాది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.15,000 వేలు చొప్పున 1,52,366 మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో రూ.225.55 కోట్ల రూపాయల మొత్తాన్ని నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల మౌలిక వసతులతో కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. విదేశీ విద్య కార్యక్రమం ద్వారా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడానికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రోజుల్లో కార్పొరేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివించాలంటే ఎక్కువ డబ్బులు ఖర్చవుతాయని వీటన్నింటి దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చారన్నారు. జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, వంటి అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇలాంటి మంచి పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరమయ్యే పరిస్థితి రాకూడదన్న ప్రధాన ఉద్దేశంతో, పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలోనే ఉండాలని వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తు జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా వరుసగా నాలుగో ఏడాది 2022-23 విద్యా సంవత్సరానికి అమ్మ ఒడి నిధులు తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.



# కృష్ణా జలాలతో చెరువులకు జలకల

### ఎత్తిపోతల ద్వారా చెరువులకు నీరువిడుదల - ఎం.పి. అవినాష్ రెడ్డి



ముద్దనూరు, జూన్ 28 ప్రభాతవార్త :

శ్రీశైలం కృష్ణా జలాలను, గాలేరు నగరి సుజల స్రవంతి పథకం ద్వారా గండికోట రిజర్వాయర్‌కు సరఫరా చేయించి, ఎత్తిపోతల పథకం ద్వారా, ఆ కృష్ణా జలాలను, జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నుండి ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు ఆకుతోటపల్లె గ్రామాలలోని చెరువులకు అందించడం జరుగుతోందని, ఎత్తిపోతల పథకం కింద గాలేరు నగరి స్రుజల స్రవంతి ప్రధాన కాలువ నుండి చెరువులకు కృష్ణా జలాలను విడుదల చేసే కార్యక్రమాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముదునూరు మాజీ మండలాధ్యక్షుడు కేవీ మునిరాజారెడ్డిలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దనూరు మండలం, కాండ్లోపల్లె గ్రామంలోని జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నుండి, ఎత్తిపోతల పథకం కింద, ముద్దనూరు మండలంలోని ఆకుతోటపల్లె పెద్ద చెరువుకు, అలాగే ఉప్పలూరు గ్రామంలోని చెరువులకు, నీటిని విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీశైలం కృష్ణా జలాలను అక్కడి నుంచి కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్ కు తెప్పించి జలాలను జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నుండి ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు, ఆకుతోటపల్లె చెరువులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని వందల అడుగుల లోతుకు బోర్లు వేసినప్పటికీ, నీరు లేక రైతులు ఇబ్బంది పడేవారు అన్నారు. తమ చీనీ చెట్లకు ట్యాంకర్లతో నీటిని తెచ్చుకొని ఇబ్బందులు పడేవారు అన్నారు. అయితే ప్రస్తుతం ఇక్కడ నీటి సమస్య ఉండదు అన్నారు. ఆరు గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం గండికోట జలాశయంలో 27 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామాల్లోని చెరువులకు నీటి కల వస్తుందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత జగనన్న ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని పోల్చుకుంటే ఎవరి ఆధ్వర్యంలో ఎంత అభివృద్ధి జరిగింది స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్సిపినాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్, తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### కలెక్టర్, విజయ్ రామరాజు, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష





కడప, జూన్ 28 ప్రభాతవార్త :

మత సామరస్యానికి ప్రతీక అయిన వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అందాలని, అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏకకాలంలో వచ్చిన బక్రీద్, తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం, హిందువులకు తొలి ఏకాదశి పండుగలు.. అత్యంత భక్తి, ప్రీతికరమైనవని.. ఒకే రోజు ఈ రెండు పండుగలు రావడం విశేషం అన్నారు. ముస్లిం ఆరాధ్య గ్రంధం దివ్యఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతలనుంచి మానవాళిని జాగృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు.ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ దానగుణానికి, త్యాగానికి ప్రతీక అన్నారు. ఏడాది పొడవునా ఉండే 24 ఏకాదశుల్లో ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఈ రోజు నుంచి ప్రతి వారానికి, పదిహేను రోజులకోసారి హిందువుల పండుగలు ప్రారంభమవుతాయని.. పండుగలకు సభారంభాన్నిచ్చే ఈ తొలిఏకాదశి పండుగ హిందువులకు ఎంతో భక్తి ప్రధానమైనదని... ఈ పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆకాంక్షించారు.

# అన్నమయ్య కాలిబాట సమగ్ర నివేదికలు ఏమయ్యాయి..?

- సమగ్ర సర్వేతో పాటు .. అటవీ శాఖ అనుమతులకు టిటిడి ప్రతిపాదనలు
- మామండూరు నుండి తిరుమల వరకు రోడ్డు మార్గంకు ప్రణాళికలకు ఆదేశాలు
- అన్నమయ్య కాలిబాట అభివృద్ధి అత్యవసరమని తీర్మానాలు
- అన్నమయ్య కాలిబాటకు టిటిడి ఆమోదం తెలిపినా ముందుకు కదలని అభివృద్ధి
- కాలిబాటలో సౌకర్యాలపై సీఎం ఆదేశాలకు దిక్కులేదు..



తిరుమలకు అన్నమయ్య నడిచి వెళ్ళిన మార్గాన్ని పరిశీలిస్తున్న టిటిడి చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడిచిన మార్గం ద్వారా సొంత వాహనా ల్లోనూ, నడక ద్వారా భక్తులు తిరుమలకు చేరుకునేలా రోడ్డు అభివృద్ధి చేస్తామని టిటిడి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డి ప్రకటించడమే కాకుండా, ఈ మేరకు సమగ్ర నివేదికలు (డిపిఆర్) తయారు చేయాలని అధికారులను ఆదేశించి ఏళ్ల గడుస్తుంది. మరి ఈ నివేదికలు ఏమయ్యాయో అర్థమవ్వడం లేదు. మామండూరు నుండి తిరుమల పార్వేట మండపం వరకు ఉన్న అన్నమయ్య మార్గాన్ని కూడా టిటిడి అధికారులతో కలిసి సుబ్బారెడ్డి పరిశీలించి. సానుకూలతను వ్యక్తం చేయడం కూడా జరిగింది. తదనంతరం టిటిడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే సమగ్ర సర్వే చేసి అటవీశాఖ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపాలని కూడా ఆదేశాలు జారీఆయ్యాయి. హైదరాబాద్ వైఎస్ఆర్ కడప మార్గం ద్వారా తిరుమలకు వచ్చే భక్తులకు అన్నమయ్య మార్గం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భారీ వర్షాల వల్ల తరచూ తిరుమలకు ప్రస్తుతం వెళుతున్న మార్గంలో కొండ చరియలు విరిగిపడి తిరుమల ఘాట్‌రోడ్డు భారీగా దెబ్బతింటున్న విషయాన్ని పాలకమండలి సమావేశంతో చర్చించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఉపద్రవాలు ఎదురైనా భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా కూడా అన్నమయ్య మార్గం ఉపయోగపడుతుందని అప్పట్లో టిటిడి పాలకమండలి అభిప్రాయానికి రావడం జరిగింది. త్వరలోనే టెండర్లు పిలిచి ఈ మార్గం అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతంలో వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా మామండూరు నుండి తిరుమలకు 23 కిలోమీటర్లు దూరం వరకు ప్రణాళికలు తయారు చేయాలని కూడా పాలకమండలి సమావేశంలో చర్చించి అధికారులను ఆదేశించినట్టు కూడా అప్పట్లో టిటిడి చైర్మెన్ సుబ్బారెడ్డి వివరించడం జరిగింది. మరి ఈ సమగ్ర నివేదికలతో పాటు సమగ్ర సర్వే, అటవీశాక అనుమతుల ప్రతిపాదనలు ఏమయ్యాయో అంతుపట్టడం లేదు. అన్నమయ్య కాలిబాటకు టిటిడి పాలకమండలి అమోదం తెలిపినా ఏ మాత్రం అభివృద్ధి ముందుకు కదలని పరిస్థితి నెలకొని ఉంది. అలాగే ఈ కాలిబాట అభివృద్ధితో పాటు సౌకర్యాలపై సీఎం గతంలో (మిగతా IVవ పేజీలో)

# పెండింగ్‌లో ఉన్న భూసేరణ పనులు పరిశీలన

### జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్



భూసేకరణ పనులలో రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

పీలేరు, జూన్ 28 ప్రభాతవార్త:

జాతీయ రహదారి-71లో భాగంగా పీలేరు మండలంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను బుధవారం జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ పరిశీలించారు. మండలంలోని బోడుమల్లువారిపల్లె, వేపులబైలు, గూడరేవు పల్లె, పీలేరు పంచాయతీల ద్వారా సాగుతున్న ఎన్‌హెచ్-71 నిర్మాణానికి గతంలో జరిపిన భూసేకరణలో కొన్ని కట్టడాలు, బావులు మిగిలిపోయాయి. బోడుమల్లువారిపల్లె పంచాయతీలో 38, వేపులబైలు పంచాయతీలో 25 పనులు పెండింగ్‌లో ఉండగా బుధవారం జేసీ వాటిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి వద్ద ఉన్న రికార్డులు సేకరించి వీలైనంత త్వరగా తనకు పంపాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ముడుపులవేముల గ్రామ సచివాలయాన్ని తనికీచేశారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ సేవల వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ధనుంజయ, సర్వేయర్లు రెడ్డెప్ప, వీఆర్వోలు యోగానంద్, రమ్యకష్ణ, తదితరులు పాల్గొన్నారు.


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, ప్రభుత్వానికి వారిధిగా పనిచేస్తూ
ప్రజా సమస్యలపై గళమెత్తి పరిష్కరించే
దిశగా అడుగులు వేస్తున్న
సంచలన దినపత్రిక
"వార్త"కు వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ఎ.జగదీశ్వర్ రెడ్డి
ఎం.పి.డి.ఓ., దువ్వూరు.

కె.ఉపేంద్ర రెడ్డి
ఇ.ఓ.పి.ఆర్.డి., దువ్వూరు.

డి.శ్రీధర్
ఎ.పి.ఎం., వెలుగు ప్రాజెక్టు, దువ్వూరు.

బి.వీరారెడ్డి
ఎ.ఇ., ఎపిఎస్‌పిడిసిఎల్, దువ్వూరు.

ఎం.రామచంద్రారెడ్డి
ఎ.పి.ఓ., ఉపాధి హామీ సిబ్బంది, దువ్వూరు.

పి. సుబ్రమణ్యం
ఎ.ఇ., పంచాయతీరాజ్, దువ్వూరు.

సి.వి. శివ కుమార్
ఎ.ఇ. రక్షిత మంచి నీటి విభాగం, దువ్వూరు.


# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### కలెక్టర్ విజయ్ రామరాజు





కడప, జూన్ 28 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జులై నెల మొదటి వారంలో మూడు లేదా నాలుగు రోజుల పాటు జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో ముందస్తు ఏర్పాట్లపై.. ఎస్పీ అన్బురాజన్, జేసి జి.గణేష్ కుమార్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఎఫ్ఓ సందీప్, డిఆర్వో గంగాధర్ గౌడ్, పడ ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. జూలై మొదటివారంలో కడప, ఇడుపులపాయ, కొప్పర్తి, పులివెందుల, గండికోటలలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్‌అండ్‌బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, ,, డిఆర్డీఏ పీడి ఆనంద నాయక్ , సిపివో వెంకట రావు, ఆర్అండ్‌బి ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, డీపీవో ప్రభాకర్ రెడ్డి ,సిపివో వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# టమోటా ధరలు మోత

### 30కిలోల టమోటా బాక్స్ రూ.2460

### కిలో టమోటా రూ.82 - రికార్డు స్థాయిలో ధర పలికిన వైనం



మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త:

మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో బుధవారం టమోటా ధరలు రికార్డుస్థాయిలో ధరలు పలికాయి. నాణ్యమైన టమోటా 30కిలోల బాక్స్ ఏకంగా రూ.2460 ధర పలికింది. మార్కెట్‌కు 1397 మెట్రిక్ టన్నులు టమోటా విక్రయానికి రాగా మొదటిరం 10కిలోలు బాక్స్ 690నుంచి 820, రెండవ రకం రూ.480నుంచి 680లు గరిష్టంగా కిలో టమోటా ధర రూ.82 పలికింది. మదనపల్లెతో పాటు చుట్టపక్కల వాల్మీకిపురం, గుర్రంకొండ, అంగళ్ళు, ములకలచెరువు మార్కెట్‌లకు తక్కువ టమోటాలు రావడం బక్రీదు పండుగకు ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. దిగుబడి పెరిగినా టమోటాకు బయట ప్రాంతాల్లో డిమాండ్ ఉండడం వల్ల ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోటా ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.

వార్త



## జగనన్న సురక్షకు మీరే రథసారథులు

– ఏపీఎం గంగాధర్

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో జులై 1వ తేదీ నుంచి జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడానికి మీరే రథ సారథులు కావాలని మహిళా సంఘా లకు ఐకేపీ ఏపీఎం గంగాధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా మహిళా సంఘాలతో సమీక్ష జరిపిన ఆయన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా జరిగే గ్రామ సభలలో ప్రజలు ముఖ్యం గా మహిళా సమస్యలు, యువత, విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి జగనన్న సురక్ష గ్రామ సభ వేదికగా చేసుకోవాలన్నారు. తంబళ్ల పల్లె మండలం అభివృద్ధిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని ఆయన చేస్తున్న సేవను ఆదర్శంగా తీసుకొని గ్రామ సచివాల యాల పరిధిలో జరిగే గ్రామ సభలకు హాజరై వంద శాతం సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఐకేపీ సీసీలు సూర్యనారా యణశెట్టి, రమణ, అంశిర బేగం, ఆదిలక్ష్మి, మహిళా సంఘం సభ్యులు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనం

**కమలాపురం, జూన్ 28, ప్రభాతవార్త:**

తొలి ఏకాదశి సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీవల్లీ దేవ సేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన ఆలయంలో గురువారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నారు. శ్రీ మహా విష్ణువు ఈ భువిలో మోక్షావతారంగా వెలసిన ఏకైక ఆలయం ఇదే కావడం విశేషం. హరిహరాదులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి ఎ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారికి నిత్య కల్యాణం నిర్వహించడం ఈ ఆలయంలో ప్రధాన విశేషం. తొలి ఏకాదశి పర్వదినం నాడు భువిలో ఉత్తర ద్వారం ఈ ఆలయంలో మాత్రమే తెరుస్తారు. నిత్య కల్యాణాలతో నిత్య మంగళ వాయిద్యాల తో భూలోక వైకుంఠం గా విరాజిల్లుతున్నఈ ఆలయంలో ప్రతి మాసంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తుంటారు. తొలి ఏకాదశి పండగ పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ, జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని ఆలయ మాఢవీధుల్లో గరుఢ వాహనంపై ఊరేగిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆలయ సేవకులు మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే ఈ ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శిస్తే సకల శుభాలు కలుగు తాయన్నారు.

## పాఠశాల అభివృద్ధిపై పేరంట్స్ సమావేశం

**రామసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త:**

మండలంలోని మట్లివారిపల్లె జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధిపై హెచ్ఎం బాలసుబ్రమణ్యం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు మనబడి, నాడునేడు, అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, ఆణిముత్యాలు వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తేవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్పనాయుడు, సిపీ దామోదర్, మాజీ ఛైర్మెన్ సర్దార్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగనన్నసురక్ష పై అవగాహన సదస్సు

**రామసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త:**

మండలంలోని ఉలపాడు పంచాయితీ గ్రామ సచివాలయంలో బుధవారం తహశీల్దార్ దైవరాజన్ సిబ్బందికి జగనన్న సురక్ష కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జగనన్న సురక్షలో అర్హులు ఉంటే ప్రతి ఒక్కరూ లబ్ధిపొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది గృహసారదులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రికి 200 అదనపు పడకలకు భవనాలు

ఏపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త:**



మదనపల్లె జిల్లా ఆసుపత్రికి అదనంగా 200పడకల సామర్థ్యం కలిగిన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు ఏపిఎంఎస్ఐడిసీ ఎండి మురళీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మెడికల్ కళాశాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి మెడికల్ కళాశాలకు ముందే 200పడకల కలిగిన భవనాలు నిర్మించి వైద్యసేవలు ఇక్కడ ప్రారంభిస్తారన్నారు. త్వరలోనే అదనపు గదులు నిర్మాణం కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు. మొదటగా వైద్యసేవలు ప్రారంభించి మెడికల్ కళాశాల పూర్తి అయిన తరువాత ఇక్కడి విభాగాలను పంపడం జరుగు తుందన్నారు. ఈయనతో పాటు ఎస్ఈ క్రిష్ణారెడ్డి, ఈఈలు దనుంజయరెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, డిఈ కరీముల్లా, సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి, ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్‌రాజులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త దాడి

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త:**

భార్యపై భర్త దాడిచేసి గాయపరిచిన సంఘటన మదనపల్లెలో మంగళ వారం రాత్రి జరిగింది. పట్టణంలోని సుబ్బయ్యపేటకు చెందిన వినోద్ ఓ బార్‌లో పనిచేసేవాడు. రోజూ మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో భార్య ప్రియ(22) మంద లించింది. దీంతో ఆగ్రహించిన భర్త ఆమెను చితకబాదాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబసభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై ఒకటవ పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## యూపిహెచ్‌సి వైద్యునిపై చర్యలు

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త:**

పట్టణంలోని రామారావుకాలనీ యూపిహెచ్‌సి వైద్యుడు సాయితేజనాయక్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐటియూసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్టీయూ భవన్‌లో వారు మాట్లాడుతూ గతంలో లెప్రెసి సర్వే చేసి పారితోషికంగా రాలేదని ఆశా కార్యకర్తలు డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓకుఫిర్యాదు చేశ్శారని కక్ష పెంచుకొన్న మెడికల్ అధికారి ఏఎన్ఎంలను యూపిహెచ్‌పిని పిలిపించి బెదిరించారన్నారు. అర్బన్ పిహెచ్‌సిల్లో ఉన్న వారందరూ పిలిపి వారిముందు అధికారులకు ఫిర్యాదు చేసిన వారిని తిట్టారని తెలిపారు. వెంటనే ఆయనపై విచారణ చేసి న్యాయం చేయాలని లేనిపక్షంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులకు పథకాలు

డిపిఓ ధనలక్ష్మి

**మదనపల్లె. జూన్ 28 ప్రభాతవార్త :**



జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయనున్నట్లు డిపిఓ ధనలక్ష్మి తెలిపారు. రూరల్ మండలంలోని కొత్తవారిపల్లె పంచాయితీలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి డిపిఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలన్నారు. అర్హులు అందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడా లన్నారు. నాలుగేళ్ళుగా వివిధ పథకాలు వేలాది మంది లబ్దిపొందా రన్నారు. ఇంకా లబ్దిపొందని వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హత పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రకాష్, ఈఓఆర్‌డి వెంకట సుబ్బయ్య, వార్డుమెంబర్లు క్రిష్ణమూర్తి, సరేష్, సెక్రటరిగిరి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు టమోటా మార్కెట్‌కు సెలవు

**మదనపల్లె. జూన్ 28 ప్రభాతవార్త :**

మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డుకు గురువారం బక్రీదు పండుగ సందర్భంగా సెలవు ప్రకటించినట్లు మార్కెట్‌యార్డు మండీ యజమానులు నేడొక ప్రకటనలో తెలిపారు. గురువారం రైతులు ఎవరూ టమోటాలు మార్కెట్‌కు తీసుకురాకూడదని వ్యాపార లావాదేవీలు నిర్వహించబడవని తెలిపారు. శుక్రవారం యదావిధిగా యార్డు తెరవబడునని పేర్కొన్నారు.

## శిలాఫలకంలో సర్పంచ్ పేరు లేకపోవడం శోచనీయం

జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్

**మదనపల్లె. జూన్ 28 ప్రభాతవార్త :**



పట్టణంలోని కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాలయ సీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. బిసిలు, దళితు లపై చిన్నచూపు చూస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల సచివాలయ నూతన ప్రారంభోత్సవంలో టిడిపి సర్పంచ్ ప్రభాకర్ పేరును శిలాఫలకంలో రాయకపోగా ప్రోటోకాల్ పాటించలేదని ప్రశ్నించిన జనసేన, టిడిపి కార్యకర్తలను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 6వ వార్డు కౌన్సి లర్ ప్రసాద్‌బాబు వైసిపి పార్టీకి చెందిన కౌన్సిలర్‌ను దళిత కులం పేరుతో దూషించి అవమానించడం జరిగిందన్నారు. దీనిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఇకనైనా వైసిపి ఎంపి, ఎమ్మెల్యేలు మారి బిసి, ఎస్‌సిలకు కల్పిస్తున్న హక్కులను కల్పించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జంగాల శివరామ్, జగదీష్, గ్రానైట్ బాబు, కుమార్, నవాజ్ పాల్గొన్నారు.

## అక్రమ రేషన్‌బియ్యం తరలిస్తున్న డిటి అరెస్టు

మదనపల్లె డిఎస్‌పి కేశప్ప వెల్లడి

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త :**

ప్రజలకు సరఫరా చేయాల్సిన రేషన్‌బియ్యాన్ని అక్రమంగా విక్రయించిన డిప్యూటి తహశీల్దార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. డిఎస్‌పి కథనం మేరకు వివరాలిలావున్నాయి. తంబళ్లపల్లె రేషన్ గోడౌన్‌లో విదులు నిర్వహిస్తున్న డిప్యూటి తహశీల్దార్ పసుపులేటి హరిప్రసాద్ డేటా ఎంట్రీ ఆపరేటర్ సదాశివతో కలసి ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో రాయచోటి సివిల్‌సప్లై మేనేజర్ శ్రీనివాసులు తంబళ్ళపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు బుధవారం హరిప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో 10వేల కిలోల రేషన్ బియ్యం, 51క్వింటాళ్ళ పాఠశాలకు తరలించాల్సిన బియ్యం, 38క్వింటాళ్ళ చక్కెర, కందిపప్పు 29కిలోలు, 223 లీటర్ల పామాయిల్ అక్రమంగా విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.4.66కోట్లు ఉంటుందని తెలిపారు. కేసు విచారణ చేసి నిందితున్ని అరెస్టు చేయడంలో సిఐ సాధిక్ అలీ, ఎస్ఐలను డిఎస్‌పి అభినందించారు.

## బక్రీద్‌ను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలి

డిఎస్‌పి కేశప్ప

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త :**



నేడు అత్యంత పవిత్రంగా జరుపుకునే బక్రీద్‌ను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప పిలుపు నిచ్చారు. మదనపల్లె పట్టణంలో బెంగుళూరు బస్టాండు నుంచి దక్నీపేట, ఆర్ఆర్‌స్ట్రీట్, చిత్తూరు బస్టాండు, టౌన్ బ్యాంకు సర్కిల్, సిటిఎం రోడ్డు, అంబేద్కర్‌సరిక్ల్, మెట్రో సర్కిల్, ఇంద్రానగర్, ఎన్‌టిఆర్ సర్కిల్, అనిబిసెంట్ సర్కిల్, బెంగుళూరు రోడ్డు వరకు సబ్‌డివి జనల్, ఏపిఎస్‌పి బెలాలియన్ పోలీసు సిబ్బందితో ప్లాట్‌మార్చ్ నిర్వహించారు. బక్రీదును ప్రశాతంగా జరుపుకోవాలని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ ప్లాగ్‌మార్చ్‌లో మదనపల్లె వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా, తాలూకా సిఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ క్రిష్ణయ్య, ఎస్ఐలు హరిహరప్రసాద్, మధు, స్పెషల్‌పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుల ఎన్నిక

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త :**



పట్టణంలోని రామారావుకాలనీలో ఉన్న అక్షయహోటల్‌లో ఏపి ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనికన్ 1104 అద్యక్ష, కార్యదర్శుల ఎన్నిక బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్‌పిడిసిఎల్ డిస్కం అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమించే కార్మికులకు మెరుగైన పిఆర్‌పిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఎన్నికల్లో మదనపల్లె డివిజన్ 1104అధ్యక్షులుగా బి.శంకర్‌రెడ్డి, కార్యదర్శిగా ఎస్.జాఫర్ వలిను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ అధ్యక్షులు ఎం.పాండురంగయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, రీజనల్ నాయకులు ఆర్.గణేష్ విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన వైద్య అధికారులు

**నిమ్మనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నిమ్మనపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారిణిగా డాక్టర్ దీక్షారాణి, రమేష్ బాబు బాధ్యతలు బుధవారం చేపట్టారు. విజయనగరం నుంచి డాక్టర్ దీక్షారాణి, తరిగొండ నుంచి రమేష్‌బాబులు బాధ్యతలు చేపట్టగా గతవారం రోజులుగా మండల స్థాయి అధికారుల్లో ఎంపిడిఓ శేషగిరిరావు, ఎంఈఓ నారాయణలు బాధ్యతలు చేపట్టారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

**కురబలకోట, జూన్ 28 ప్రభాతవార్త :**



జగనన్న సురక్షకార్యక్రమాన్ని ఆర్డీఓ ఎంస్.మురళి తనికీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద 15నిమిషాల పాటు ప్రభుత్వ పథకాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. ఇదివరకే అర్హులుగా ఉండి పథకాలు మంజూరు కాకుండా ఉంటే వారిని గుర్తించి పేర్లు నమోదుచేసుకోవాలని ఆదేశించారు. సర్టిఫికెట్లును సత్వరమే అవసరమైన వారికి ధరఖాస్తులు స్వీకరించి సచివాలయాల ద్వారా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఎంపిపి దస్తగిరి, గ్రామ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, విఆర్‌ఓలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విమలేశ్వర మోటార్సు హోండా షోరూమ్ ప్రారంభం

**పీలేరు, జూన్ 28 ప్రభాతవార్తః**



కలకడ పట్టణంలో నూతనంగా విమలేశ్వర మోటార్సు హోండా ఆథరైజ్డ్ షోరూమ్‌ను బుధవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా హోండా షోరూమ్ యజమాని తెదేపా ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్చంతో సాదరంగా ఆహ్వానిం చారు. ఈకార్యక్రమంలో కలకడ మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తితో రైతులు ఆర్థికాభివృద్ధి : ఎంపిపి

**కురబలకోట, జూన్ 28 ప్రభాతవార్త:**



పాల ఉత్పత్తితో రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని పాడిఆవుడులు, లేగదూడలను సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. బుధవారం కురబలకోటలోని పశువైద్యశాలలో జాతీయ కృత్తిమ గర్భాధారణ కార్యక్రమంలో భాగంగా లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగళ్ళు పశువర్ధకశాఖ ఏడి శ్రీదర్ మాట్లాడుతూ నత్తల నివారణ గురించి వివరించారు. డిప్యూటి డైరెక్టర్ కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ పశువులకు భీమా తప్పనిసరిగా చేయిస్తే ప్రమాద వశాత్తు మరణిస్తే భీమా వెంటనే వస్తుందన్నారు. లేగదూడలకు ఇంజక్షన్‌లు వేయించారు. ఈ ప్రదర్శనల్లో మొదటి బహుమతి ఎల్లారెడ్డి దూడ, రెండవది రవీంద్ర, మూడవది రామప్రసాద్ దూడ లను ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాతా మనో హర్, ఎంపిటిసి ఎర సాసుల్లా, కురబలకోట, కొత్తకోట పశువైద్యధి కారులు నవీన్. జగన్‌మోహన్‌రెడ్డి, గోపాలమిత్రలు సుధాకర్ రెడ్డిశేఖర్, కార్తి కేయ, రైతులు పాల్గొన్నారు.

## ఏపీపీగా రఫీ అన్సారీ

**పీలేరు, జూన్ 28 ప్రభాతవార్తః**



పీలేరులోని 11వ అదనపు జిల్లా జడ్జి న్యాయస్థాన ఇన్‌చార్జి అదనపు న్యాయవాధి (అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీపీ)గా పీలేరుకు చెందిన సీనియర్ న్యాయవాధి , పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రఫీ అన్సారీ నియమితులైయ్యారు. 11వ అదనపు జిల్లా జడ్జి ఏ పీపీగా పనిచేస్తున్న చంద్ర కుమార్‌రెడ్డి పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అసిస్టెంట్ సెషన్సు జడ్జి కోర్టు ఏపీపీగా పనిచేస్తున్న రఫీ అన్సారీకి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శన్‌రెడ్డి ఈనెల 22వ తేదీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఉత్తర్వుల మేరకు రఫీ అన్సారీ బుధవారం బాద్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ఏపీపీగా బాధ్యతలు స్వీకరించిన అన్సారీని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్ హుస్సేన్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## బదిలీ, ప్రమోషన్లుపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**పీలేరు, జూన్ 28ప్రభాతవార్తః**



స్థానిక మండలంలోని జంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం బదిలీ, ప్రమోషన్లుపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం జరిగింది. హెచ్ఎం రెడ్డెప్ప బదిలీపై తలపుల ఉన్నత పాఠశాలకు, చంద్రమౌళి స్కూల్ అసిస్టెంటు పీఈగా పదోన్నతిపై కలిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల (తెలుగు)కు లీలావతి బదిలీపై వాల్మీకిపురం ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ఎంగా వెళ్లిన సందర్భంగా జంగంపల్లె జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గంగాధరం అధ్యక్షతన ఘనంగా సన్మానం జరిగింది. వారి సేవలను కొనియాడారు. ఈకార్య క్రమంలో హరీఫ్, రేణుక, రమణ, రమణయ్య, ఆనందరాజు, అశోక్ కుమార్, ఫారూక్, రామమూర్తి, టీవీ.రమణ, పాఠశాల కమిటీ ఛైర్మన్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం

**కేవి.పల్లె , జూన్ 28 ప్రభాతవార్తః**



మండలంలోని వగళ్ల గ్రామ పంచాయతీ సచివాలయ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంఎల్ఓ హేమంత్‌కుమార్ మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, సచి వాలయ కన్వీనర్ల్లుల జయరామచంద్రయ్య, ఖాదర్‌బాషా, రామకొండారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి వలంటీర్లు, గహసారధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

**కేవి.పల్లె, జూన్ 28 ప్రభాతవార్తః**



స్తానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.కొత్తపల్లెలో పనిచేస్తూ పూర్వపు పాఠశాలకు తిరిగి వెళ్లిన భాగ్యలక్ష్మిని పాఠశాల సిబ్బంది, సీఆర్పీ హెచ్ఎం సన్మానించారు. నాలుగు సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై ఈపాఠశాలలో పని చేస్తూ కనోనా సమయంలో కూడా అభివద్ధికి నాడు-నేడు సక్రమంగా నెరవేర్చి పాఠశాల అభివద్ధికి కషిచేశారు. వత్తి పట్ల అంకితభావంతో పనిచేసి పూర్వ పాఠశాలకు వెళ్లిన సందర్భంగా ఆమెను అభినందిస్తూ హెచ్ఎం శ్రీహరి, పాఠశాల హెచ్ఎం నాగమ్మ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బేబీ, ప్రసన్నలక్ష్మీ అంగన్‌వాడీ సిబ్బంది పాఠశాల యాజమాన్య కమిటి ఘనంగా సన్మానించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**పీలేరు,జూన్ 28 ప్రభాతవార్తః**



అర్హులైన ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాలు అమలయ్యేలా పక్కా ప్రణాళికను సీఎం అమలుచేసి ఖచ్చితంగా లబ్ది చేకూరు స్తుండటం మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి అన్నారు. బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆయనతో పాటు ఎంపీపీ సతీష్‌రెడ్డి, జీవి తనయుడు రాకేష్‌రెడ్డి చిత్తూరు మార్గంలోనా మోడల్‌కాలనీలో ఇంటింటికి తిరిగి సంక్షేమపథకాలను వివరించారు. ఇప్పటికి అర్హ్వలు ఉన్నట్లయితే వలంటీర్లు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో పీలేరు మండల వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, ఏఎంసీ సభ్యులు నరేష్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, నాగభూషణం, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## మాలల ఆత్మీయ సమావేశానికి విశేష స్పందన

**ఓబులవారిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన మాలల ఆత్మీయ సమావేశానికి విశేష స్పందన వచ్చింది. నవ్యాంధ్రప్రదేశ్ మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ భవనంలో మంగళవారం తెదేపా మాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి భారీగా ఏపీ లోని పలు ప్రదేశాల నుంచి భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీడీపీ మాలల నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు టీడీపీ కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జి.అభినేత్ర తెలిపారు. ఈ సందర్భంగా అభినేత్రను భారీ పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎస్సీ సామాజిక వర్గానికి తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పజెప్పాలని అధి నాయకుడు లోకేష్ బాబుకు తెలిపినట్లు చెప్పారు. కొంత మంది నాయకుల వల్లే బహుజనులు నియోజకవర్గంలో పార్టీకి దూరం అవుతు న్నారన్నారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు పునరాలోచించి నియోజకవర్గంలో తెదేపా పైన నాయకులుపైన ప్రక్షాళన చేపట్టి అర్హులైన వారికి పార్టీకోసం పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలన్నారు.

## మహిళా సాఫ్ట్‌వేర్‌ను కాటేసిన పాము

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**

మహిళా సాఫ్ట్‌వేర్‌ను పాము కాటేసిన సంఘటన మంగళవారం రాత్రి తంబళ్లపల్లె మండలంలో జరిగింది. మండలంలోని రామిగానిపల్లెకు చెందిన టి.శశికళ (21) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తోంది. తల్లిదండ్రులను చూడడానికి మంగళవారం రాత్రి బెంగళూరు నుంచి వచ్చింది. రామిగానిపల్లిలో బస్సు దిగగానే పాము ఎడమ కాలిపై కాటేసింది. హుటాహుటిన తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం మదనపల్లికి తరలించారు.

## ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా కంటి ఆపరేషన్లు

– ఆనందంతో ఆపరేషన్ చేయించుకున్న అవ్వా, తాతలు

**ఓబులవారిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో నిర్వహించిన ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా అవ్వా, తాతలకు కంటి ఆపరేషన్లకు విశేష స్పందన లభించడంతో ఆపరేషన్లు చేయించుకున్న అవ్వా తాతలు ఆనందంలో మునిగి తేలుతున్నారు. అన్ని విదాలా ఆపద్బాంధువుడులా ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు సాయి వికాస్ రెడ్డి రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో వందల మందికి కంటి ఆపరేషన్లు చేయించి అరవింద్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో తిరిగి మళ్లీ వారిని ఇళ్లకు చేర్చడం ఎంతో అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముక్కా రూపానందరెడ్డి ఫౌండే సన్ ద్వారా ఎంతో మంది అనాథలకు, ఆలయాలకు, ఆరోగ్య బాధితులకు, విద్యా ర్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ బాసటగా నిలవడం ఆనందదాయమని ప్రజలు కొనియాడుతున్నారు.

## రూ.38కోట్లు పరిహారం విడుదల

**వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**



పులివెందుల తాలూకాలోని నాలుగు పనులకు సంబంధించి రైతులకు చెల్లిం చాల్సిన రూ.38కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి తెలిపారు. వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లె రిజర్వాయరు, అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, ఇతరత్రా వాటికి రైతులకు చెల్లించాల్సిన నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జీవో విడుదల అయ్యేందుకు కృషిచేసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, పాడా ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం వైకాపానే

**వీరపునాయునిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**



రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం వైకాపా ఒక్కటేనని మండ లాధ్యక్షుడు రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని ఉరుటూరు1 రైతు భరోసా కేంద్రంలో బుధవారం కందులు (ఎల్ఆర్ జి52) చిరుసంచులను 100శాతం సబ్సిడీతో ఆయన పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అంది స్తున్నట్లు తెలిపారు. కమలాపురం ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలానికి 5క్వింటాళ్ల కంది విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. చిరు సంచులను తీసుకున్న ప్రతి రైతు వీటిని సాగుచేసి పంట నమోదు చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది సుష్మ, గురుప్రసాద్, బాషా, నాయకులు వెంకట రామిరెడ్డి, గంగిరెడ్డి, శ్రీరంగడు, రైతులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యం

**పులివెందుల రూరల్, జూన్ 28, ప్రభాతవార్త :**



చిరుధాన్యాలు ఉపయోగించి తయారు చేసిన ఆహార పదార్థాలు తినడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని ఫుడ్‌సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జయమ్మ తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పలు రకాల చిరుధాన్యాలను ఉపయోగించి మల్టీ గ్రెయిన్ మిల్లెట్ మాల్టును ఎలా తయారు చేసుకోవాలో విద్యార్థులకు వివరిం చారు. కార్యక్రమంలో పావనదీప్తి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## జూలై 3న శాఖాంబరీ దేవి దర్శనం

**రాయచోటి టౌన్, జూన్ 28ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో జూలై 3న శ్రీ భద్రకాళి అమ్మవారికి శాఖాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులు అమ్మ వారి అలంకరణకు కావలసిన పండ్లు, కూరగాయలు ఇవ్వదలచిన వారు దేవ స్థానం నందు 2వ తేదీ సాయంత్రం లోపల తెచ్చి ఇవ్వలసిందిగా ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు తెలిపారు.

## వేరుశనగ పంటకు విత్తనశుద్ధి తప్పనిసరి

– జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

**గాలివీడు, జూన్ 28ప్రభాతవార్త:**



వేరుశనగ పంటకు విత్తనం వేసే సమయంలో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెలిగల్లు గ్రామ రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పాటించాల్సిన విత్తనశుద్ధి, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించారు. అంతేగాక భూసార పరీక్షలు కూడా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మురళీధర్, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, విఎఎ. రమేష్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వర్తించని వనిపెంట ఎస్‌పిఎం



**మైదుకూరు, జూన్ 28ప్రభాతవార్త:**

మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామంలో ఉన్నటువంటి సబ్-పోస్ట్ ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న వెంకటలక్ష్మి విధులకు సక్రమంగా రావడం లేదని, ఆలస్యంగా వస్తూ ఉంటుందని ఆ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు వాపోతున్నారు. వనిపెంట గ్రామంలో ఉన్న సబ్-పోస్ట్ మాస్టర్ వెంకటలక్ష్మి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు సరైన సమయానికి రాకుండా ఉదయం11 గంటలకు వచ్చి మధ్యాహ్నం 1:30, 2 గంటల లోపే వెళ్ళిపోతుందని ఆ కాస్త సమయంలో వచ్చిన ప్రజలకు సహకరించడం లేదని వనిపెంట గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు చెబుతున్నారు. వనిపెంట సబ్- పోస్ట్ ఆఫీస్ ముందు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఒకవేళ దగ్గరే కదా అని ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఆమె విధులనుండి వెళ్ళిపోతుందని విధులకు వచ్చిన తర్వాత నుండి వినియోగదారులు జమ ఉపసంహరణలు కొరకు 1గంట నుండి 1:30 వరకు వేచి ఉండాల్సిందేనని ప్రజలు చెబుతున్నారు. నగదు ఉపసంహరణ 5 వేల రూపాయలు ఐనా 10 వేల రూపాయలుఐనా వారం రోజులపాటు వేచి ఉండాల్సిందేనన్నారు. కొత్త ఖాతా కొరకు వారం రోజులపాటు వేచి ఉండాల్సి వస్తోందని. ఎవరైనా కస్టమర్లు రెవెన్యూ స్టాంప్స్, ఎన్వలప్ కవర్స్ పోస్టల్ స్టాంప్స్ కొరకు వెళితే కొన్ని నెలల నుండి మా దగ్గర స్టాకు లేదని వనిపెంట సబ్ పోస్ట్ మాస్టర్ వెంకటలక్ష్మి చెబుతున్నారు. డిపాజిటర్లు, కస్టమర్లు, ముసలి వారు ఎవరైనా వచ్చినా కూడా వారికి సహకరించకుండా గంటలతరబడి వేచి ఉండాల్సి వస్తుంది కస్టమర్లను గౌరవించకుండా అగౌరవంగా మాట్లాడుతూ వస్తుందని వనిపెంట వాసులు చుట్టుపక్కల గ్రామస్తులు ఆమెపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల ప్రగతికి సచివాలయాలు మూలం

**- ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

**జమ్మలమడుగు, జూన్ 28, ప్రభాతవార్త:**



దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మహాత్మ గాంధీయ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సచివాలయ, వార్డు వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి నవరత్నాలతో నవశకా నికి నాంది పలికారని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గొరిగెనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, ధర్మాపురంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సచివాలయ, వార్డు వాలంటరీ వ్యవస్థను నెలకొల్పి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకే అందజేస్తూ ఎక్కడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేకంగా రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పి ఆ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ ఆధునిక పనిముట్లు సబ్సిడీ ధరలకు అందించడం జరుగుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ప్రయోజనం చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు అశ్వని, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శివమ్మ, సురేష్, పలువురు వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రార్థనలకు ముస్తాబవుతున్న హజరత్ జమలుల్లా ఈద్గా

**రాయచోటి, జూన్ 28**

**ప్రభాతవార్త :**



రాయచోటి పట్టణం ఈద్గా నందు ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ల సహకరంతో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు వజు ఖన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. మున్సిపల్ శాఖ అధికారుల అధ్వర్యంలో ముమ్మరనగా శానిటేసన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పొలిసు శాఖ వారు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మత పెద్దలు ,మత గురువు సర్కాజి సర్ఫుద్దిన్ అధ్వర్యంలో ఉదయం 8 గంటలకు ఈదుల్ అజ్ హా ప్రార్థనలు జరుగుతాయి. ప్రార్థనలకు వచ్చే సోదరులకు అన్ని రకాల మౌలిక వసతులు (వజు ఖన ,వాహనాల పార్కింగ్ , త్రాగు నిటి ) ఏర్పాట్లు చేశామన్నారు .మున్సిపల్ ,పొలిసు శాఖ వారు ముస్లిం సోదరులు నిర్వహించుకునే కుర్బాని కోసం పట్టణంలో మూడు ప్రాంతాలలో ఏర్పాట్లు చేశారన్నారు .వారి వెంట కౌన్సలర్ అన్నా సలీం ,బేపారి జబివుల్లా ఖాన్ , ముస్లిం సోదరులు పాల్గొన్నారు,

## ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా గౌసియాబీ

**జమ్మలమడుగు, జూన్ 28, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు ఐసీడీఎస్ ప్రాజెక్టు గ్రేడ్-1 సూపర్‌వైజర్‌గా ఎస్.గౌసియాబీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వేంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టులో గ్రేడు-2 సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న ఆమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఈమె మైలవరం మండలంలో కూడా ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు తనపై ఉంచిన బాధ్యతను సక్రమం గా నిర్వర్తిస్తానని, విధులకు న్యాయం చేకూరుస్తానని తెలిపారు. తనకు పదోన్నతిపై కల్పించిన ఐసీడీఎస్ అధికారులకు గౌసియాబీ కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, జూన్ 28, ప్రభాతవార్త:**

గోపవరం మండలం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో తెలుగు గంగ దారిలో ఉన్న దీప్తి నవోదయ కోచింగ్ సెంటర్ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆర్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ పేర్కొన్నారు. దీప్తి నవోదయ కోచింగ్ సెంటర్ పేరుతో ఒక చిన్న ఇంట్లో పాఠశాల ఏర్పాటుచేసి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ నవోదయ సైనిక్ స్కూలు పేరుతో ఒక సంవత్సరానికి రూ.60 వేల నుంచి రూ.70వేలు ఫీజుల రూపంలో తీసుకుంటూ వంద శాతం సీటు వస్తుందని దీప్తి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కొండూరు ప్రవీణ్ ప్రచారం చేసుకుంటూ ఉన్నారన్నారు. దూర ప్రాంతాల నుంచి బద్వేలు పట్టణంలో నవోదయ సైనిక్ కోచింగ్ పేరుతో విద్యార్థులను దీప్తి కోచింగ్ సెంటర్‌లో చేర్పిస్తే విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా సరైన పడక గదులు లేకుండా అనేక ఇబ్బందులు పెడుతూ ఇష్టానుసారంగా విద్యార్థులను తిడుతూ ఉన్నారన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదురఉగా మోకాళ్లపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు హరి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'యువ ఉత్సవ్' యువత ప్రతిభకు చక్కని వేదిక

**కడప వైద్యవిభాగం, జూన్ 28, ప్రభాతవార్త:**



యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతో పాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి అన్నారు. యువతరం సానుకూల దృక్పథంతో ఈ పోటీ ప్రపంచంలో రాణించా ల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారు యువతీ యువకుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు వారి అభివృద్ధికి మరింత దోహద పడతా యన్నారు. బుధవారం చాపాడు మండలం పరిధిలోని పల్లవోలు లో ఉన్న సీబీఐటీ లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైన యువతకు క్రీడల పట్ల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలలో గెలుపోటములు సమానంగా స్వీకరించా లని క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. యువ ఉత్సవ్ పట్ల నిర్వాహకులను అభినందించారు. సీబీఐటీ ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, స్టేట్ మేనేజర్ సుబ్బరాయుడు, సాధన విద్యా సంస్థల కరస్పాండెంట్ బీవీ రెడ్డి, సీబీఐటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగార్జునలు ప్రసంగించారు. కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు.

## సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ సమావేశం

**రామసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త :**

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ నారాయణస్వామి బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడి, వైఎస్ఆర్ భీమా వంటి సంక్షేమ పథకాలకు సంబంధించిన వాటిపై వివరణకోరారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్‌రైట్స్‌పై అవగాహన కార్యక్రమం

**రామసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దకురప్పల్లి పంచాయితీలో బుధవారం తహాశీల్దార్, డిటి, ఆర్ఐ, పోలీస్‌లు కలసి సివిల్‌రైట్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సివిల్‌రైట్స్ రాజ్యాంగం ప్రసాదించిన రైట్ ప్రజలకు తెలిపారు. ప్రజలకు ఉన్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. ఎవరైనా వివక్షకు గురవుతుంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## రేపే ఉపాధి హామీ సామాజిక సర్వే ఓపెన్ ఫోరం

**- ఏపీవో అంజనప్ప**

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక సర్వే పూర్తయి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో బహిరంగ విచారణ జరుగుతుందని ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప విలేకరులకు తెలిపారు. మండలంలో ఉపాధి హామీలో 1400 పనులకు గాను కూలీల వేతనాలు రూ.5.49 కోట్లు, మెటీరియల్ ఖర్చు రూ.16 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖలో 46 పనులకు గాను రూ.1.22 కోట్లు పనులు జరిగాయని చెప్పారు. ఈ జరిగిన ఉపాధి పనులను సామాజిక సర్వే బృందం నిష్పక్షపాతంగా పరిశీలించి నివవేదికలు పంచాయతీ స్థాయిలో వివరించారని శుక్రవారం వారు తమ నివేదికలను మండల స్థాయి గ్రామ సభకు నివేదిస్తారని తెలిపారు. ఈ సామాజిక సర్వేకు జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరవుతారని తెలిపారు.

## అభివృద్ధి పనులకు పాలకమండలి ఏకగ్రీవ ఆమోదం

**ప్రొద్దుటూరు జూన్ 27, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, జరగబోవు అంచనా ఆమోదం కొరకు అజెండాలో పొందుపరిచిన అంశాలన్నిటిని మున్సిపల్ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన బుధవారంమున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ పరిధిలో జరుగుతున్న సిసి రోడ్లు మురుగునీటి కాలువల నిర్మాణానికి రేటిఫికేషన్ ద్వారా పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది మరియు కొన్ని పనులకు అంచనాలు తయారు చేసి అజెండాలో ఆమోదం కొరకు పొందిపర్చిన అంశాలను కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 18 వ వార్డు కౌన్సిలర్ వెల్లాల మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఎర్డు పరిధిలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని వారికి తగిన సౌకర్యాలు లేని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తెచ్చారు విద్యార్థులు చదువుకోవడానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన అవసరాలు కల్పిస్తూ అదనపు ఉపాధ్యాయులను నియమించేటట్లు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముడుపల్లి లక్ష్మీదేవి నాగరాజు రెడ్డి లు కృషితో నాలుగు కోట్లతో గాంధీ పార్కును అభివృద్ధి చేసిన నేపథ్యంలో వారికి కేక ధన్యవాదాలు తెలిపారు 13వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ శ్రీరాముల పేటలో అక్రమంగా భవనాలను నిర్మిస్తున్నారని అవి అక్రమంగా ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా కమీషనర్ కు విజ్ఞప్తి చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. అక్రమ కట్టడాల వల్ల ప్రజలకు ముప్పు ఏర్పడుతుందన్న వాస్తవం తెలిసినా నివారించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారన్నారు. తక్షణమే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు స్పందించిన కమిషనర్ రమణయ్య మాట్లాడుతూ ఆ వివాదం కోర్టులో ఉందని కోర్టు ఉత్తర్వుల మేరకు ఆ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను నివారించడంలో మున్సిపల్ అధికారుల వైఫల్యం

**13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష**

**ప్రొద్దుటూరు, జూన్ 28, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో అక్రమ కట్టడాలను నివారించడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని 13వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో జరిగిన మున్సిపల్ సాధా రణ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు ఈ సందర్భం గా శ్రీరాముల పేటలో ఒక యజమాని 2019లో గృహ నిర్మాణానికి అను మతులు పొంది చీరల దుకాణం పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొని కారణంగా ఆ యజమాని అనుమతులు లేకుండా మూడంతస్తుల భవనం నిర్మించి అందులో ఫంక్షన్ హాల్ లాడ్జి రూములు నిర్మించారన్నారు. ఈ నిర్మాణాలను నివారించే ప్రయత్నం కూడా చేయక మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ కట్టడాలను నివారించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ కట్టడాల వల్ల ఏదైనా ప్రజలకు ప్రమాదం జరిగితే నివారించడానికి చర్యలు తీసుకునే అవకాశం లేదన్నారు ప్రజలకు ముప్పు కలుగు తుందని తెలిసిన మున్సిపల్ అధికారులు నిమ్మకు నిరీత్తినట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు ఈ అక్రమ కట్టడాలకు ప్రభుత్వ నిబంధనల మేర కు ఉండాల్సిన ఎలాంటి క్లియరెన్స్‌లు లేవన్నారు ప్రజలకు ముప్పు ఉందని తెలిసిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. డబుల్ టాక్స్ వల్ల మున్సిపాలిటీకి ఆదాయం రావచ్చేమో కానీ ఆ నిర్మాణాల వల్ల ప్రజల కలిగే ముప్పును నివారించలేమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలాంటి అక్రమ కట్టడాలపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు అందించాలి..

**కడప ఎడ్యుకేషన్, జూన్ 28, ప్రభాతవార్త:**




ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్‌ఎస్‌వైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపాఠ్య పుస్తకాలు ఇవ్వలేం బయటే కొనండి అంటూ ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. ఇంటర్ విద్యా మండలి నిధులను నాడు- నేడు, జగనన్న ఆణిముత్యాలకు మళ్లిస్తున్నామని అంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదివే విద్యార్థులకు మాత్రం పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్, వినయ్ పాల్గొన్నారు.

## రక్తదాన ప్రచారం ఎంతో అవసరం

**కడప వైద్యవిభాగం, జూన్ 28, ప్రభాతవార్త:**



కడప నగరంలో దాదాపు 3 సంవత్సరాల నుంచి రక్తదాన కరపత్రాలు పంచుతూ సేవలందిస్తున్న అబ్దుల్ రాయల్ కరీముల్లాను కడప నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పత, ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఇలియాస్ బాషా ఘనంగా సత్కరించారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి రక్తదాన ప్రచార కార్యక్రమాలు చేస్తూ మరింత మంది మన్ననలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎఫ్.ఎం.ఖాదర్, సీఎస్ ఖాజాబీర్, సాజిత్, మహబూబ్ బాషా, వాజిద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో హాజరు పట్టిక నామఫలకాలు తెలుగునే ఉండాలి

**డా॥ తవ్వా వెంకటయ్య**

**వైవీయూ జూన్ 28, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టిక తప్పనిసరిగా తెలుగులో రాసేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యుల డా.తవ్వా వెంకటయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి గారిని కోరారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అధికార భాషా సంఘం సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటన జరిపి ప్రధానోపాధ్యాయులతో ఉపాధ్యాయులతో సమీక్ష జరిపి తెలుగు అమలు శాతాన్ని పరిశీలించనున్నా రని ఆయన అన్నారు. అందుకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి స్పందిస్తూ పాఠశాలల్లో తెలుగు అధికారి కంగా అమలుకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

## ఖాజీపేట మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రయివేట్ వ్యక్తుల హాల్‌చల్

**ఖాజీపేట జూన్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల్లో, ఉద్యో గుల పనితీరులో మార్పులు తీసుక రావటానికి అనేక యత్నాలు చేస్తున్న ప్ప టికి రెవిన్యూ ఉద్యోగుల్లో మాత్రం సామాన్యప్రజలు అంటే అదే నిర్లక్ష్యం అదే లెక్కలేనితనం కనిపిస్తున్నాయి. ఖాజీపేట మండలంలోనున్న ప్రతి పంచాయతీలకీ విఆర్వో, వీఆర్‌ఏలు ఉండగా ఎక్కువభాగం మంది తమ కొడుకులతో, భర్తలతో విధులు నిర్వ హిస్తున్నారు. ఆయా పంచాయతీల్లో సర్వ పెత్తనాలు వారియే. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సైతం చూసిచూడనట్లు ఉండటం గమనార్హం. సదరు ఉద్యోగుల స్థానంలో పనిచేసే ఉద్యోగి కాని ఉద్యోగి ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించి వసూలు చేయడం ఇక్కడి దారుణ పరిస్థితిలికి పరాకాష్ట. సామాన్య ప్రజలు ఆఫీసులోకి వస్తే నిర్లక్ష్యంగా లెక్కలేనితంగా కనీసం మర్యాద మరిచి మాట్లాడే అధికారులు. సదరు విఆర్వో ల బంధువుల బిడ్డలు ఆఫీసులోకి వచ్చి ఏకంగా నిద్రపోతున్న అడిగే నాధుడే లేకపోగా వారికి సపర్యలు చేయటం ఇక్కడ కొసమెరుపు. లంచాల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. మ్యుటేషన్‌కి ఒకరేటు పాస్‌బుక్‌కి ఒకరేటు ఇలా ప్రతిపనికిఒకరేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారు ఇక్కడి వసూల్ రాజాలు. ఒక ఖాజీపేట మండలంలో సుమారు 20 మంది పైగానే అనధికార వీఆర్‌ఏ సిబ్బంది ఉన్నా రంటే ఆశ్చర్యం లేదు. రెవిన్యూలో నిజాయితీపరులుగా ఉన్న వాళ్లను కూడా అవినీతి పరులుగా తయారు చేస్తున్న మరి కొంతమంది సిబ్బంది. ఇదంతా ఒక ఎత్తైతే మమ్మల్ని ఎవడు ఏమి చేయలేడు అనే రీతిలో వ్యవహరిస్తుండడం మరో ఎత్తు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయాలపైన దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జగనన్న సురక్ష కార్యనిర్వహణకు సిద్ధం కండి

**- ఎంపీడీవో సురేంద్రనాథ్**

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో జులై 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జగనన్న సురక్ష గ్రామ సభల నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. బుధవారం ఆయన జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా కోటకొండ సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో జరిగే జగనన్న సురక్ష గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు కచ్చితంగా హాజరుకావాలని ప్రజల నుంచి వచ్చే సమస్యలను వంద శాతం పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఇతర ప్రజాప్రతినిధుల పూర్తి సహకారంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, సర్పంచ్ అరుణ చంద్రశేఖర్, ఎంపీటీసీ కవిత పద్మ నాభరెడ్డి, కార్యదర్శి గాయత్రి, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు కుష్టు వ్యాదిపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని వైద్య సిబ్బంది సూచించారు. బుధవారం కోసువారిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ అనుపమ ఆదేశాల మేరకు మండలం లో ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా కుష్టు వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో కుష్టు వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను ఇంటింటా సర్వే ద్వారా గుర్తించాలని వెంటనే తమ దృష్టికి తెస్తే వారికి ఽకుష్టు వ్యాధి నివారణ కోసం మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బం ది, ఆశా కార్యకర్తలు కుష్టు వ్యాధిపై ముమ్మరంగా సర్వేతో పాటు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపే ఉపాధి హామీ సామాజిక సర్వే ఓపెన్ ఫోరం

**- ఏపీవో అంజనప్ప**

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక సర్వే పూర్తయి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో బహిరంగ విచారణ జరుగుతుందని ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప విలేకరులకు తెలిపారు. మండలంలో ఉపాధి హామీలో 1400 పనులకు గాను కూలీల వేతనాలు రూ.5.49 కోట్లు, మెటీరియల్ ఖర్చు రూ.16 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖలో 46 పనులకు గాను రూ.1.22 కోట్లు పనులు జరిగాయని చెప్పారు. ఈ జరిగిన ఉపాధి పనులను సామాజిక సర్వే బృందం నిష్పక్షపాతంగా పరిశీలించి నివవేదికలు పంచాయతీ స్థాయిలో వివరించారని శుక్రవారం వారు తమ నివేదికలను మండల స్థాయి గ్రామ సభకు నివేదిస్తారని తెలిపారు. ఈ సామాజిక సర్వేకు జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరవుతారని తెలిపారు.

## బక్రీదు త్యాగానికి ప్రతీక

**మతపెద్ద సిరాజ్‌బాష**

**రామసముద్రం జూన్ 28, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ముస్లిం మత పెద్ద ముత్వల్లి సిరాజ్ భాష తెలిపారు.పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. గురువారం బక్రీద్ నేపథ్యంలో ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముత్వల్లి సిరాజ్ బాషా,మహబూబ్ బాషా, షాబుద్దీన్ బాషా,కె సిరాజ్ బాషా, పాత్రికేయులు అన్సర్ భాష భాష, పి మస్తాన్, ఖాదర్ భాషా, కట్టెల మండి షమీ, వాటర్ షమీ, పాన్ షాప్ ఇమ్రాన్, మిల్క్ షాప్ ముబారక్, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2023లో కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

**కడప జూన్ 28, ప్రభాతవార్త**



బాస్కెట్ బాల్ గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23-25 వ తేదీలలో గుంటూరులో జరిగిన మొదటి ఇంటర్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ బాలురు విభాగంలో కేఎస్ఆర్ ఎం కళాశాల విద్యార్థులు ఇ. సూర్య ప్రకాష్, వి. సాయి చరణ్, టి. నాగేంద్రకుమార్, జి. రాఘవేంద్ర, ఎం. వంశీ క్రిష్ణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో వై ఎస్ ఆర్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రదర్శతో ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని, ప్రశంసాపత్రాలను అందుకున్న విద్యార్థులను అభినందిం చారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వంశీ నాయక్, నారాయణ, కే ఎల్ ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంగాదేవి పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



ఏకాగ్రతతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో చక్రనాయక్ పేర్కొన్నారు. బుధవారం ఏపీ మోడల్ స్కూల్లో ఆయన విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాద్యమం పేద విద్యార్థులకు వరం లాంటిదని ప్రతి ఒక్కరూ దీని షెడ్యూలు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి జేవీకే కిట్లు అందాయా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో ప్రతి ఏటా ఏపీ మోడల్ స్కూల్ మండల స్థాయిలో ఎంపికవుతుందని ఈ ఏడాది ఏపీ మోడల్ స్కూల్ మండల స్థాయి జిల్లా స్థాయిలో మూడో స్థానంలో నిలిచిందని ట్రిపుల్ ఐటీకి ఈ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన కొనియాడారు. ఎంఈవో-2 వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్, గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఉజ్వల భవిష్యత్తు అధిరోహించాలని ఆయన తెలిపారు. నైతిక విలువలు విద్యా ప్రమాణాలు విద్యార్థికి ముఖ్య లక్షణాలని వీటిని ఆచరిస్తే భవిష్యత్తులో మంచి ప్రయోజకులవుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటి రెడ్డి శివశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు జమ్ముద్వేగం, శ్రీకల, విజయ, విజయకుమారి, శ్రీనివాసులు, సుధాకర్, నిత్య పూజయ్య, రాజేశ్వరి, అరుణ్‌కుమారి, భారతి, ప్రసాద్, సోమశేఖర్ నాయక్, సుధీర్‌కుమార్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## సచివాలయాన్ని రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కమలాపురం, జూన్ 28, ప్రభాతవార్త:**



గ్రామ సచివాలయ ఏర్పాటు అభినందనీయమని ప్రజలకు మంచి పాలన అందించడమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని టి.చదిపిరాళ్ల గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ టి.చదిపిరాళ్ల గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మించి ప్రారంభిం చడం ఎంతో హర్షనీయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సచివాలయ వ్యవస్థ లేదన్నారు. ఏపీ ప్రభుత్వం ఆదర్శంగా నిలబడిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజల ముంగిటకే తీసుకురావడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరు వులు, వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు ఏయడం జరిగిందన్నారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు ఏవి అవసరమో వాటిని ముందు గానే ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు, మంచి పరిపాలన అందివ్వడమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీవో శేషాచలపతి, ఏవో సరస్వతి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు జాతిని విశ్వవ్యాప్తం చేసిన ప్రతిభాశాలి పివి

**ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 15, ప్రభాతవార్త**



తెలుగు జాతిని విశేషమైన కీర్తిని తీసుకొచ్చిన వారిలో పీవీ అగ్రగన్యుడని రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో పీవీ నరసింహారావు 103వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పీవీ నరసింహారావు అద్భుతమైన ప్రతిభా శాలని పలు భాషల్లో పండితుడని సాహిత్య పరంగా పరిపాలనపరంగా ఆయన చేసిన సేవలు మరువలేనివని సుబ్రహ్మణ్యం కొనియాడారు. కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయుల రామచంద్ర విజయ మోహన్ రెడ్డి, భోగ గంగాధర్, మరి, నరేష్, కార్తీక్, పాల్గొన్నారు.

## వైవీయూ డిగ్రీ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేసిన వీసీ

**వైవీయూ జూన్ 28, ప్రభాతవార్త**



యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 23వ తేదీ నుంచి జరుగుతున్న డిగ్రీ పరీక్షలను విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , వైవియు పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం కడప నగరంలో ఉన్న నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల, స్పిరిట్ డిగ్రీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. సౌకర్యాల గురించి వాకబు చేశారు. పరీక్ష కేంద్రంలోని వసతులను, మరుగు దొడ్లను గమనించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా చూడా లని నిర్వాహకులకు సూచించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎలాంటి, అనుమానాలకు తావివ్వకూడదని పరీక్షా కేంద్రాల అధికారులకు సూచించారు. ఓబుల వారిపల్లి,ఒంటిమిట్ట, రాజంపేట, కోడూరులో జరుగు తున్న డిగ్రీ పరీక్ష కేంద్రాలు పూర్వపు కుల సచివులు ఆచార్య విజయ రాఘవ ప్రసాద్, వైవియు పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలో 57 కేంద్రాలలో పరీక్షలు మొదలయ్యాయన్నారు. 42,300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

## ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి

**దువ్వూరు, జూన్ 28, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధి హామీ ఏపీవో రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో ఉపాధి హామీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా కూలీలు ఎక్కడ తక్కువ వస్తున్నారో గుర్తించి కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి రోజూ కూలీకి వచ్చిన వెంటనే ఫొటో తీయాలని అలాగే పని ముగించుకొని వెళ్లిన తరువాత ఫొటో తీయాలన్నారు. ఉపాధి హామీ రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే 7 రికార్డులుంటాయని, వాటి నిర్వహణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ఈ సమీక్షలో ఈసీ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదు

**తిరుమల ట్రస్ట్ సహకారంతో విద్యా సామాగ్రి వితరణ సంతోషకరం**

**- మండల విద్యా శాఖాధికారి పిల్లి నాగరాజ**



మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు.
విద్యా సామాగ్రి అందజేస్తున్న ఎంఈవోతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు

బద్వేలు అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా ముందుకు పోవాలని బద్వేలు మండల విద్యా శాఖాధికారి పిల్లి నాగరాజ అన్నారు. గురువారం చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగుళూరు వారి సహకారంతో విద్యార్థులకు అన్ని రకాల విద్యా సామాగ్రిని ఎంఈవో పిల్లి నాగరాజ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, వీరభద్రస్వామి దేవాలయం మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, వాసవీ, వనిత క్లబ్ చార్టర్డ్ అధ్యక్షురాలు పత్తి హేమలత మరియు పత్తి పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, పబ్బతి శ్రీదేవి, గొంట్లా కుమారి, కాలవ రాజేశ్వరితో పాటు పలువురి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈవోతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి, ఉపాధ్యాయులు సి.రమణారెడ్డి, కె.శారదాదేవి లు శాలువాలతో సత్కరించి విద్యార్థులకు ప్రతి సంవత్సరం విద్యా సామాగ్రి వితరణ చేస్తున్న తిరుమల ట్రస్ట్ వారికి వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎంఈవో పిల్లి నాగరాజా మాట్లాడుతూ పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులు చదువుకోవడానికి అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఇవ్వనటువంటి విద్యా సామాగ్రిని తిరుమల ట్రస్ట్ బెంగుళూరు వారి సహకారంతో ప్రతి విద్యార్థికి అందజేయడం జరిగిందని, కావున విద్యార్థులందరూ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా చిన్న వయసు నుండే అలవరచుకోవాలన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసు నుండే క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనలు అభ్యసించి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా విద్యార్థి దశ నుండే ముందుకు పోవాలన్నారు. అప్పుడే తల్లిదండ్రులకు, పాఠశాల గురువులకు మంచి గుర్తింపు తీసుకువచ్చినవారవుతారన్నారు. చదువుతో పాటు సంస్కారం, సేవా భావం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. ప్రతి విద్యార్థి తిరుమల ట్రస్ట్ వారు ఇచ్చిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమం



నందలూరు, జూన్ 28

ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా నందలూరులోని సౌమ్యనాథస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాల్లో రెండో బుధవారం ఉదయం శ్రీసౌమ్యనాథస్వామి లక్ష్మీగోదాదేవి అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శాస్త్రోక్తంగా రుత్వికులు సింహలగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభం మీదకు గరుడ పతాకం ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలికారు. ధ్వజారోహణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ నటేష్‌బాబు, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, అర్చకులు సునీల్, సాయి పాల్గొన్నారు.

# మానవత్వం మంటకలిపిన కన్నతల్లి

**తన ఆనందం కోసం హింసిస్తున్న తల్లి**

నందలూరు, జూన్ 28 ప్రభాతవార్త



గాయాలతో ఉన్న బాలుడు

అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని ఒక పసికందును కన్నతల్లి కాలయముడిలా ప్రవర్తించిన సంఘటన నందలూరు మండలం అరవపల్లెలో వెలుగు చూసింది. జాహురున్నీషా అనే వివాహితకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె ఆనందానికి అడ్డుగా ఉన్నారని ఇద్దరిని ఆకేపాడు క్రాస్‌వద్ద ఉన్న మదరసాలో చర్చిగా చివరి కొడుకు మూగవాడు కావడంతో అతన్ని అక్కడ ప్రవేశం లేదని అన్నారు. దీంతో ఆ తల్లి పిల్లవాడిని చిత్రహింసలు పెట్టసాగింది. తన ఆనంద కార్యక్రమాలకు అడ్డుగా ఉన్నదని అగ్గితో కాల్చి తీవ్రంగా గాయాలు అతని ఇంటి నుండి బట్టలు లేకుండా రోడ్డుపై తిరుగుతూ గొల్లపల్లెలో ఉండే అక్కడున్న స్కూల్ టీచర్ మహేష్ అతని గురించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సుబ్బరాయుడు, దిలీప్ వచ్చి అతన్ని తీసుకెళ్లి విచారిస్తున్నారని సమాచారం.

# పెప్సీ గోడౌన్‌పై దాడి కేసులో మరో నలుగురు నిందితులు అరెస్ట్

**కీలక నిందితుల కోసం ప్రత్యేకంగా గాలింపు**

కడప క్రైం, జూన్ 28, ప్రభాతవార్త:

కడప నగరంలోని చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలో కొండాయపల్లి సమీపంలో ఉన్న పెప్సీ గోడౌన్‌పై ఈనెల 19న సాయంత్రం కొంత మంది ఆకతాయిలు దాడి చేసిన సంఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో చిన్నచౌకు సీఐ శ్రీరామ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన జరిగిన రెండు రోజుల్లోనే 11 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈనెల 27న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. బుధవారం ఈ కేసులో నిందితులైన డిగ్రీ విద్యార్థి కల్లూరు మల్లికార్జునరెడ్డి అలియాస్ మల్లి, తిలక్‌నగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థి దండిపోయిన శివ అలియాస్ శివ యాదవ్, మరో విద్యార్థి మాసాపేటకు చెందిన మున్నంగి రాజేష్ అలియాస్ మాసాపేట రాజేష్‌లను అరెస్టు చేశారు. మరో బాలుడిని ప్రభుత్వ బాలుర గృహానికి తరలించారు. ఈ కేసులో నిందితులందరినీ అరెస్టు చేస్తామని కడప డీఎస్పీ తెలిపారు.

# ఈశ్వరీదేవి అమ్మవారి హుండీల ఆదాయం రూ.4.79 లక్షలు

బ్రహ్మంగారి మఠం, జూన్ 28



ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మనుమరాలైన జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా 4,79,174 రూపాయలు నగదు అమ్మవారి పీఠాధిపతి శివ కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలు 4 నెలలకు సంబంధించినవి అని ఈశ్వరీదేవి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.వి. జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో రాజంపేట తనిఖీ అధికారి శివయ్య మరియు భక్తులు, స్థానిక ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాముని సన్నిదిలో జిల్లా జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి

ఒంటిమిట్ట జూన్28, ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయాన్ని బుధవారం జిల్లా జడ్జి శ్రీనివా స ఆంజనేయ మూర్తి సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు జడ్జికి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఈసందర్భంగా జడ్జి స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ చరిత్ర గురించి అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ,యస్ఐ మదుసూదన్‌రావు,ఆర్ఐ వెంకట రమణ తదితరులుపాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల మంజూరు కావడం హర్షదాయకం

**వైస్ ఎంపీపీ యధుభూషన్ రెడ్డి**

గాలివీడు, జూన్ 28



ప్రభాతవార్త :

మండలానికి జూనియర్ కళాశాల మంజూరు కావడం హర్షదాయకం అని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలసి కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలానికి జూనియర్ కళాశాల మంజూరు కావడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. కళాశాల మంజూరు చేయించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి విద్యార్థులు,తల్లిదండ్రులు,మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఆవుల నాగభూషన్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు ఎస్. ఖాదర్ మొహిద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, నులివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి,పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్ నాయుడు, సుబ్బారెడ్డి, సూరి పాల్గొన్నారు.

# గొప్ప పరిపాలనాదక్షుడు పి.వి.నరసింహారావు

వేంపల్లె, జూన్ 28,



పి.వి.నరసింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ప్రభాతవార్త :

స్వర్గీయ పి.వి.నరసింహారావు గొప్ప పరిపాలనాదక్షుడు, తెలుగు బృహస్పతి అని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి కొనియాడారు. బుధవారం వేంపల్లెలో స్వర్గీయ పి.వి.నరసింహారావు 102వ యంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ పి.వి.నరసింహారావు స్వాతంత్ర్య సమరయోధుడు, కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. ఆరేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా పనిచేశారు. ఆరుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ మంత్రి వర్గాలలో రక్షణ, విదేశీ మానవ వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, కొమ్మద్ది రాజారెడ్డి, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

బద్వేలు అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త :



ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐక్యమత్యానికి ప్రతీకగా బక్రీదు పండుగ నిలుస్తుందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్పూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరుచుకోవాలన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు.

# వెంకటరమణ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

చిన్నమండెం, జూన్ 28ప్రభాతవార్త:



మండలంలోని దేవగుడి పల్లి గ్రామం కొండమాలలో బుధవారం కొరమట్ల వెంకటరమణ మరణించిన విషయం తెలిసి మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాలు విచ్చేసి భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి నారాయణ, లక్ష్మయ్య, రామచంద్ర, మాజీ సర్పంచ్ మల్లికార్జున, సుగవాసి శ్రీనివాసులు, తెలుగు యువత మండల అధ్యక్షులు తౌహీద్ ఖాన్, బడిశెట్టి రవి, కె. ప్రసాద్ , ముని, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో వైసిపి ప్రభుత్వం

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

రైల్వేకోడూరు రూరల్, జూన్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు ఎంతో విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని సచివాలయం-1, 2లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు పన్నినా అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ముఖ్యంగా అనంతరాజుపేట 1, 2 సచివాలయాల్లో ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని అన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌ను లాంచనంగా ప్రారంభించారు. ప్రజల కోరిక మేరకు ఎంపిటిసి జనార్ధన్‌రాజు ఎన్నో కష్టాలు ఉన్నా ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం నిర్మించి తనదైనశైలి అనంతరాజుపేట నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి పందేటి జనార్ధన్‌రాజు, నియోజకవర్గ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వెంకటరామరాజు, మల్లి, ఆదినారాయణ, రమణారెడ్డి, రాజారెడ్డి, బుల్లెట్ శివ, బత్తల సుబ్రమణ్యం, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, సొసైటి ప్రెసిడెంట్ సుదర్శన్‌రాజు, వివికంబ్రిక సర్పంచ్ శ్రీరామ్‌వినోద్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్ సుదర్శన్ అరెస్ట్

బి.కొత్తకోట, జూన్ 28, ప్రభాతవార్త:



గత ఏడాది ఎర్రచందనం స్మగ్లింగ్‌లో నిందితుడిగా ఉన్న సుదర్శన్ అలియాస్ కొండలస్వామిని బుధవారం ఎస్సై రామ్మోహన్ సారథ్యంలో కాండ్లమడుగు క్రాస్ వద్ద అరెస్టు చేశారు. గత ఏడాది లక్కిరెడ్డిపల్లెకు చెందిన పవన్ అతని సోదరుడు సుదర్శన్ అలియాస్ కొండల స్వామి మరియు 8 మంది ఓ క్వాలీస్ వాహనంతో పాటు 2 ద్విచక్ర వాహనాల ద్వారా 8 ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తుండగా శంకరాపురం క్రాస్ వద్ద వారిని అదుపులోకి తీసుకొని ఎర్రచందనం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అప్పట్లో పవన్ సోదరుడు సుదర్శన్ క్వాలీస్ వాహనంలో నుంచి పరారయ్యాడు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సుదర్శన్‌ను బుధవారం కాండ్లమడుగు క్రాస్ వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో ఎస్సై రామ్మోహన్ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ స్థాయి ఏక్‌భారత్, శ్రేష్ట భారత్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థి యుగంధర్

చిట్వేలి, జూన్ 28 ప్రభాతవార్త



30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కడప ఆధ్వర్యంలో గల చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ట్రూప్ ఎన్‌సిసి విద్యార్థి పసుపుల యజ్ఞధర్, ఎన్‌సిసి డైరెక్టరేట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని గుంటూరు గ్రూపు ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి ఏక్‌భారత్, శ్రేష్ట భారత్ పాల్గొనడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌బిఎన్ ప్రసాద్, ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 26 వరకు గుంటూరులో ఈ కార్యక్రమం జరిగిందని, ఇరు రాష్ట్రాల ప్రాంతాల నుంచే కాకుండా హర్యాన, చత్తీష్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో సంస్కృతి ఆచారాలతో పాటు జాతీయ సమైక్యత పరస్పర సహకారం, న్యాయకత్వం, క్రమశిక్షణ తదితర విషయాల గురించి ఎన్‌సిసి విద్యార్థులతో యజ్ఞధర్ తన అనుభవాన్ని పంచుకున్నట్లు, కొత్త విషయాలను తెలుసుకోవడం విద్యార్థి సంతోషం వ్యక్తం చేసినట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, దుర్గరాజు, యుగంధర్, దొండ్లవాగు శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటసుహాసిని, ప్రణవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త



వేంపల్లెలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

గత మార్చి, మేనెలల్లో వచ్చిన అకాల వర్షాలకు అన్నిరకాల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులందరికీ జగన్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డిలు అన్నారు. అరటి, మామిడి రైతులకు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయడం వల్ల మిగతా పంటలు నష్టపోయిన రైతులు బాధపడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో చాలాసార్లు అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయన్నారు. సరైన పంటలు పండక అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నష్టాలకు లోనై నిరాశ చెంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు కూడా ఉన్నాయన్నారు. కావున పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మల్లికార్జున, తెదేపా నాయకులు గోటూరు నాగభూషణం, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మాబుషరీఫ్, బాబు, మహమ్మద్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదు

పుల్లంపేట, జూన్ 28



ప్రభాతవార్త

పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించారని అప్పయ్యరాజుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి అన్నారు. బుధవారం అమ్మఒడి కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజం ఏదైనాసరే వారి తలరాతను మార్చగలిగే శక్తి చదువుకు మాత్రమే ఉందని నమ్మిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల క్రితం రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. మన పిల్లలు బాగుండాలి అన్న ఒక్క ప్రధాన ఉద్దేశ్యంతోనే జగనన్న అమ్మఒడి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. మండలంలోని మైనార్టీలు ఎక్కువగా ఉన్న అప్పయ్యరాజుపేటలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసుకుని పిల్లల స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాఠశాలను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోతున్నామని ఆమె పేర్కొన్నారు. ఎంఇఒ మాట్లాడుతూ అమ్మఒడి, జగనన్న విద్యాకానుక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్, వైస్ ఛైర్మన్, తల్లిదండ్రులు, విద్యార్థులు, మహిళా పోలీసు, ఇంకా పలువురు టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళను వేధించిన కేసులో భర్త కటకటాల పాలు

బి.కొత్తకోట, జూన్ 28, ప్రభాతవార్త:

మహిళను భర్త, అత్తమామలు, బంధువులు మానసికంగా, శారీరకంగా హింసించినందుకు మదనపల్లి జూనియర్ సివిల్ కోర్టు భర్త శంకర్‌కు జైలు శిక్ష విధించింది. బి.కొత్తకోట ఎస్సై రామ్మోహన్ వివరాల మేరకు కాండ్లమడుగు క్రాస్‌కు చెందిన పూజారి రుక్మినిని మదనపల్లికి చెందిన శంకర్‌తో 2011లో వివాహం జరిపించారు. అయితే రుక్మిణిని భర్త శంకర్ అతని తల్లిదండ్రులు శివమ్మ, వెంకటరమణ, కుటుంబ సభ్యులు అమరావతి, వేమ నారాయణ, రాధలు మానసికంగా, శారీరకంగా తరచూ వేధించసాగారు. ఈ వేధింపులు తాళలేక రుక్మిణి 2013లో భర్త శంకర్, అత్తమామలు, బంధువువులపై బి.కొత్తకోట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రుక్మిణి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సుకుమార్ శంకర్, కుటుంబ సభ్యులపై 498ఎ మరియు డౌరీ అరాస్మెంట్ కేసు నమోదు చేశారు. నాటి నుంచి ఈ కేసు మదనపల్లి ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ కోర్టులో వాదోపవాదాలు జరుగుతూ వచ్చాయి. బుధవారం ఇరువురి వాదనలు అనంతరం మదనపల్లి జూనియర్ ఫస్ట్ క్లాస్ సివిల్ జడ్జీ ఆసిఫా సుల్తానా కేసు పూర్వాపరాలు విచారించి శంకర్‌ను నిందితుడిగా నిర్ధారించి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధించారు. శంకర్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను నిందితులుగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు.

# కొత్తకోడూరు ఆదిశంకరాచార్యుల మండపానికి ముక్కా ఫౌండేషన్ విరాళం

రైల్వేకోడూరు రూరల్, జూన్ 28



ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని కొత్తకోడూరులో శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల మఠానికి ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రజాసేవకు అంకితభావంతో పని చేస్తు న్నామని, పూర్తిస్థాయిలో ప్రజాసేవకు అంకితమై ముక్కా రూపానందరెడ్డి ఫౌం డేషన్ ప్రజాసేవలో పని చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, నరసింహశర్మ, సురేష్‌కుమార్, రామ్మోహన్, ప్రవీణ్‌కుమా ర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట మున్సిపాలిటికి రూ.26 కోట్ల నిధులు మంజూరు

**సిఎం ఆదేశాలతో కదిలిన ఫైలు**

రాజంపేట అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 26 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. గత యేడాది ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల్లో కళ్యాణోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి రాజంపేట మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు చేప ట్టేందుకు 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరా రు. ఆ తర్వాత రెండు మూడుసార్లు సిఎంను కలిసి నిధు లు మంజూరు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ కోరారు. నిధులు మంజూరు చేయడం అటుంచి సిఎం హామి నెరవే రకపోతే మున్సిపాలిటి పరిధిలో ప్రజల్లోకి వెళ్లడం ఇబ్బం దికరంగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి కూడా కోరారు. రాజంపేట ఎంపి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డిలతో కూడా పోలా శ్రీనివాసులురెడ్డి మాట్లాడి సిఎంను కలిసి నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యంపై చర్చించారు. ఈ ప్రయత్నాలు కూడా ఫలించకపోవడంతో ఎంపి వద్ద పలుమార్లు మున్సిపల్ ఛైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిఎంతో పాటు సజ్జల దృష్టికి ఇటీవల నిధుల మంజూరు విషయం తీసుకుపోయినట్లు తెలిసింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాజంపేట మున్సిపాలిటిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి డిపిఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశాలు అందాయి. ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. 20 రోజుల క్రితం రాజంపేట మున్సిపాలిటి కేంద్ర ప్రభుత్వం అమృత్-2 పథకం కింద మంచినీటి సమస్య కోసం 30 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఆ తర్వాత మున్సిపల్ ఛైర్మన్ మిగతా పనులు చేపట్టేందుకు సిఎంఒ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి ధనుంజయ్యారెడ్డిని ఆదేశించినట్లు తెలుస్తోంది. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు నివేదికలు సిద్ధం చేసి పంపారు. మున్సిపాలిటి పరిధిలోని 13 సచివాలయాల పరిధిలో 26 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. సిఎంఒ ఆదేశాలతో డిఎంఎ నుంచి రాజంపేట మున్సిపాలిటికి 26 కోట్ల నిధులు మంజూరుకు సంబంధించిన ఫైలుకు ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. అధికారికంగా మున్సిపాలిటికి 26 కోట్లు నిధులు మంజూరుకు సం బంధించిన ఉత్తర్వులు చేరే అవకాశం ఉందని మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలిసింది. మున్సిపాలిటిలో మార్కెట్ అభివృద్ధికి సుద్దగుంతల్లో అభివృద్ధి చేసి లోతట్టు ప్రాంతం నుంచి ప్రజలకు ఇబ్బంది లేకుండా అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలంలో రైతుబజారు పెట్టే విషయమై యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాధాన్యత రంగానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి. 4 సచివాలయాల నిర్మాణం చేపట్టేందుకు స్థలాలను పరిశీలించినట్లు సమాచారం. వచ్చే పాలకవర్గ సమావేశంలో 26 కోట్ల నిధులు ఏయే పనులకు ఖర్చు చేయాలో పాలకవర్గ సమావేశంలో తీర్మానించే అవకాశం ఉంది.

# అన్నమయ్య కాలిబాట సమగ్ర నివేదికలు ఏమయ్యాయి..?

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన ఆదేశాలు కూడా అమలుకు నోచుకోని పరిస్థితులున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలోనే ఈ మార్గం అభివృద్ధి గురించి ఆలోచన చేశారని అప్పటి టిటిడి ధర్మకర్తల మండలిలో కూడా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు అన్నమయ్య మార్గాన్ని అభివృద్ధి చేస్తామని కూడా టిటిడి అప్పట్లో ప్రకటించింది. శ్రీ వేంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనార్చన చేసిన తొలి తెలుగు వాగ్గేయకారుడు, ద్రావిడాగమ సార్వభౌములు తాళ్లపాక అన్నమాచార్యులు. కడపజిల్లా రాజంపేట మండలం తాళ్లపాకలో క్రీ.శ.1408లో అన్నమాచార్యులు జన్మించారు. శ్రీ వేంకటేశ్వరుని ప్రియభక్తులు అన్నమాచార్యుల జన్మస్థలాన్ని టిటిడి గుర్తించిన తరువాత 1982లో తాళ్లపాకలో అన్నమయ్య ఆరాధన మందిరాన్ని నిర్మించారు. ఆ తరువాత అన్నమాచార్యులు ఆరాధించిన తాళ్లపాకలోని 11వ శతాబ్దం నాటి శ్రీ చెన్నకేశవ, శ్రీ సిద్ధేశ్వర, శ్రీ సుదర్శన చక్ర ఆలయాలను టిటిడి దత్తత తీసుకుంది. అన్నమయ్య 108 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సుమారు 700 సంవత్సరాల తరువాత మొట్టమొదటి సారి అన్నమయ్య తిరుమలకు నడిచి వెళ్ళిన మార్గం అభివృద్ధికి టిటిడి ధర్మకర్తల మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి 22 రోజుల్లోనే టిటిడి చైర్మెన్ ఈ రహదారి నిర్మాణంకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించడం శుభపరిణామంగా అప్పట్లో అందరూ భావించారు. శతాబ్దాల నుండి ఎదురు చూస్తున్న శ్రీవారి భక్తుల కల టిటిడి అప్పట్లో ఇచ్చిన డిపిఆర్ ఇవ్వమన్న ఆదేశాలతో నెరవేరుతాయని అందరూ భావించారు. ఈ మార్గం అభివృద్ధికి అంచనాలు రూపొందించాలని ఆధికారులకు టిటిడి ఆదేశాలు జారీ చేశారు. అన్నమయ్య మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు, తిరుమలకు అన్నమయ్య నడిచి వచ్చిన మార్గంలో భక్తులు నడిచి వచ్చే అవకాశం కలి్పంచాలని నిర్ణయించామని కూడా తెలియజేసింది. ఈ మార్గం ప్రతిపాదన చాలా ఏళ్లగా ఉన్నా కార్యరూపం దాల్చలేదని, పూర్తిస్థాయిలో సంప్రదాయబద్ధంగా అన్నమయ్య నడిచి వచ్చిన మార్గంలో భక్తులు వచ్చేలా చూసేందుకు టిటిడి కృతనిశ్చయంతో ఉన్నట్టు కూడా పాలకమండలి తెలిపింది. వర్షాల సమయంలో ప్రస్తుతమున్న తిరుమల అలిపిరి రహదారితో కొండ చరియలు తరచూ విరిగిపడుతూ రాకపోకలకు ఆటంకం కల్పిస్తుండడం కూడా అన్నమయ్య మార్గం అభివృద్ధి చేయాలన్న యోచనకు బలంగా మారిందని అప్పట్లో టిటిడి పాలకమండలి ఆదేశాలతో అందరూ భావించారు. తిరుమలకు అన్నమయ్య నడిచి వెళ్ళిన మార్గంలో తిరుమలకు చేరుకునే చోటు, అన్నమయ్య పార్వేట మండపం వద్ద కలుస్తుంది. అంటే ఈ మార్గం అన్నమయ్య పార్వేట మంటపంకు ఏదో దగ్గరి సంబంధం ఉందని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ఈ మార్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక నేతగా వైఎస్ కుటుంబంలో వైఎస్ రాజారెడ్డి నుండి వైఎస్ జగన్ వరకు మూడు తరాలుగా సన్నిహితుడిగా ఉన్న కడపజిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాదరెడ్డిని చెప్పవచ్చు.









